

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

02 మార్చి ,2025 ఆదివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


### పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర

# చట్టం చేయాలి

- తక్షణమే రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తి స్థాయిలో అందించాలి
- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 1:**–రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం ప్రకటించాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం మోసపూరిత ఆలోచనలతో రద్దు చేసిన 3 నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు సిద్ధపడుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం వేములపల్లి మండల కేంద్రంలో మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పోరాటంతో వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలతో వ్యవసాయరంగం నిర్వీర్యమై రైతులు మరింత నష్టపోతారని తెలిపారు. దీనిపై దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. వీటిని రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించినా ఆచరణలో అమలు కావడంలేదన్నారు. పెట్టుబడిదారి, పారిశ్రామిక, కార్పొరేట్, భూస్వామివర్గాలకు లబ్ధి చేకూర్చేలా విధానాలను అనుసరిస్తూ, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని ప్రధాని మోడి ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ప్రధానంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పంట బీమా పథకం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. దేశ సంపదను సృష్టించే రైతులను, కౌలు రైతులను విస్మరించడం తగదన్నారు. వ్యవసాయంపై అనుబంధ రంగాలు, చిన్న వ్యాపారులు ఆధారపడి ఉన్నారని, కేంద్రం విధానాల కారణంగా ఈ రంగాలు సంక్షోభంలోకి వెళ్లడంతో మెజార్టీ ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై 50శాతం అదనంగా కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతులు ఏకమైతే మోడీ ప్రభుత్వం పతనం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సిఐటీయు రాష్ట్ర నాయకులు డి.మల్లేష్, జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, రైతు సంఘం నాయకులు రాంరెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.


### రంజాన్ మాసంలో నిరంతరాయంగా విద్యుత్,

# నీటి సరఫరా ఉండాలి



సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 1:–** రంజాన్ మాసం ఉపవాసాల సందర్భంగా నిరంతరాయంగా విద్యుత్, నీటి సరఫరా చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అఖిల పక్షం, ముస్లింల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అంతరాయం లేకుండా తాగు నీటి, విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత జమాతే అవామ్ అధ్యక్షుడు ఎం.ఎ.సమీఖాద్రీ మాట్లాడుతూ తెల్లవారుజామున సహరి, సాయంత్రం ఇఫ్తార్ సమయంలోనే విద్యుత్ సరఫరా లేకుండా పోతుందని అన్నారు. అనంతరం ట్రాఫిక్ సమస్యపై జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తొలగించడానికే ప్రధాన రోడ్డు ఫుట్ పాత్ బండ్లను తొలగించే చర్యలు తీసుకుంతున్నామన్నారు. అసలు ఫుట్ పాత్ పై ఎలాంటి వ్యాపారాలు చేయడానికి అవకాశం లేదని ఫుట్‌పాత్ వ్యాపారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఎన్.హరిబాబు మాట్లాడుతూ పట్టణంలోని 5 ప్రభుత్వ స్థలాలు గుర్తించామని వాటిలో వ్యాపారాలు చేసుకోవాలని ఆయన తెలిపారు. గత 60 ఏండ్ల నుండి ఫుట్ పాత్ వ్యాపారులు జీవిస్తున్నారని వారి పొట్ట కొట్ట వద్దని కొందరు నాయకులు కోరగా ఏది ఏమైనా ట్రాఫిక్ మెరుగు పరచడానికి తప్పదని డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. ప్రజల మేలు కఠినంగా వైవహరించక తప్పదని ఆయన తెలిపారు. సోమవారం ఐదు ప్రదేశాలను ఫుట్ పాత్ వ్యాపారులతో కలిసి చూపుతామని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, ఎంపీడిఓలు ఎం.శేషగిరిశర్మ, శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ డిఇఇ వెంకన్న, మాతంగి రమేష్, విద్యుత్ ఎడిఎ కె.రవికుమార్, సీఐలు నాగార్జున, వీరబాబులు పాల్గొన్నారు.



## అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండాలి

2



## యాదాద్రి కళ్యాణానికి పోచంపల్లి పట్టు వస్త్రాలు సిద్ధం

2

## క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

### యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్



**నల్లగొండ,నవభూమి,మార్చి01,:**దేశం గర్వించేలా క్రీడాకారులు ఎదగాలని నల్లగొండ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి 5వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల బాలికల ఛాంపియన్ షిప్ 2025 కు ఎంపికైన బేస్ బాల్ క్రీడాకారులకు లిబెల్లి నాగరాజు యాదవ్ గారు స్వంతంగా టీషర్ట్ లు (20,000 రూపాయలు )పంపిణీ చేశారు.లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ కార్యదర్శి శ్వేత, కోశాధికారి చిన్న కృష్ణలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా బెస్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా టీషర్ట్ లు పంపిణీ చేశారు. వీరితోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, కోచ్ లు మెరుగు శంకర్ యాదవ్, గంధ మల్ల వెంకటేష్ గౌడ్,.మంజుల ఎం. మౌనిక. శివ పాల్గొన్నారు.

## నేడు ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. నల్లగొండలోని ఐటీ హబ్ వెనకాల ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ గోదాంల్లో ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా మండలి ఓట్ల లెక్కింపు ప్రక్రియ భిన్నంగా కొనసాగనుంది.

ఓటింగ్‌లో ప్రాధాన్యతా ప్రకారం ఓటర్లు ఓటు వేయగా.. కౌంటింగ్ కూడా అదే విధంగా చేపడతారు. ముందుగా పోలైన బ్యాలెట్లన్నింటినీ కట్టలుగా కట్టి తర్వాత తొలి ప్రాధాన్యత ఓట్లను మొదలు లెక్కిస్తారు. ఆ సమయంలోనే చెల్లని ఓట్లను పక్కకు వేస్తారు. చెల్లిన ఓట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటూ విజేతకు అవసరమైన కోటాను నిర్ణయిస్తారు. చెల్లిన ఓట్లల్లో యాభై శాతం ప్లస్ ఒకటి కలిపి విజేతకు అవసరమైన గెలుపు కోటాను నిర్ధారిస్తారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఈ గెలుపు కోటాను అభ్యర్థులు సాధిస్తే సరేసరి. లేకుంటే ఎలిమినేషన్ పద్ధతిలో సుధీర్ఘంగా గెలుపు కోటా వచ్చే వరకు లెక్కింపు కొనసాగనుంది.

ఓట్ల లెక్కింపు సరిగ్గా రేపు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమవుతుంది. సోమవారం ఉదయం 6 గంటలకే ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది, అభ్యర్థులు, వారి కౌంటింగ్ ఏజెంట్లు అంతా లెక్కింపు కేంద్రానికి చేరుకోనున్నారు. వీరి సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసి సీరియల్ ప్రకారంగా కౌంటింగ్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సలను తరలిస్తారు. అయితే ఓట్ల సంఖ్య తక్కువగానే ఉండడంతో ఒకే కౌంటింగ్ హాల్‌ను సిద్ధం చేశారు. ఇందులో ఓట్ల లెక్కింపు కోసం 25 కౌంటింగ్ టేబుళ్లను, ఒక రిటర్నింగ్ అధికారి టేబుల్‌ను ఏర్పాటు చేశారు.

మొత్తం 200 పోలింగ్ కేంద్రాల్లో కేంద్రానికి ఒక బ్యాలెట్ బాక్స లెక్కన మొత్తం 200 బ్యాలెట్ బాక్సలను పోలింగ్ కోసం వినియోగించారు. అయితే వీటిని పోలింగ్ కేంద్రాల సీరియల్ నెంబర్ ప్రకారంగా ఒక్కో కౌంటింగ్ టేబుల్‌కు ఒక బ్యాలెట్ బాక్సను అందజేస్తారు.

### అన్నివర్గాల ప్రజలకు

# అందుబాటులో వైద్యం ఉండాలి

- డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బిఎల్ఆర్
- వేర్వేరుగా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 1:-** మిర్యాలగూడ పట్టణం చర్చిరోడ్డులో నూతన డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గతంలో ఈ భవనంలో ప్రారంభించిన ఆసుపత్రితో ప్రజలు ఇబ్బంది పడ్డారని అలా జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా నేరుగా వచ్చిన మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు అసుపత్రిలోని ఇఎంటీ, సిజేరియన్ వార్డులను ప్రారంబించి మాజీ శాసన సభ్యులు భాస్కర్ రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అలాగే పేద , మధ్యతరగతి ప్రజలకు కూడా ఫీజు అందుబాటులో ఉండేలా వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆసుపత్రి సందర్శించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.లాభపేక్షతో కాక సేవ భావంతో మెరుగైన వైద్య సేవలు అందించి ఆదరణ పొందాలని డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్ ఆన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లున్న అంజిరెడ్డి రివర్ ఆస్పత్రిలో అధునాతన వైద్యాన్ని సరసమైన ధరలకు సామాన్యులకు అందించాలని కోరారు. 1978 నుండి పల్నాడు ప్రాంతంలో ఎంతో అనుభవం కలిగిన డాక్టర్ గా పేదల డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ అంజిరెడ్డి ఈ ప్రాంతంలో హాస్పటల్ ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారుగతంలో ఆస్పత్రుల్లో జరిగిన చేదు అనుభవాలను పునరావృతం కాకుండా, మెరుగైన వైద్యాన్ని పేదలకు అందజేయాలని కోరారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం, డాక్టర్ లోకిరెడ్డీ అంజిరెడ్డి మాట్లాడుతూ అనుభవమైన వైద్యులు ఉన్న తమ ఆసుపత్రులు ముఖ్యంగా గుండె, గ్యాస్ట్రోఎంటరాలజీ, మెదడుకు సంబంధించిన శాస్త్ర చికిత్సలు అధునాతన పద్ధతుల్లో జరుపబడతాయి అన్నారు. మోకాళ్ళ జాయింట్ రీప్లేస్మెంట్ సేవలు, పుట్టుకతోనే చెవుడు మూగవారికి ప్రత్యేక వైద్యం అందజేస్తామన్నారు. మరో 15 రోజుల్లోగా ఆరోగ్యశ్రీ సేవలు కూడా తమ ఆసుపత్రిలో అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస్ఐ వైద్య సేవలు అందించబడతాయ న్నారు. ఇప్పటికే ఆంధ్రలో పలు ప్రాంతాలలో ఆసుపత్రులు, నర్సింగ్ ఫార్మసీ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తుండటమే తమ పనితనానికి గీటురాయిగా చెప్పారు. అధునాతన వైద్యం కోసం హైదరాబాద్ గుంటూరు వంటి పట్టణాలకు వెళ్లి వ్యయ భారం పడకుండా మిర్యాలగూడలోనే అన్ని సేవలు అందించేందుకు తమ ఆసుపత్రి లో వైద్య సేవలు అందుబాటుల. కార్యక్రమంలో ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ లోకిరెడ్డి అంజిరెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుష్మ, సీనియర్ మేనేజర్ శ్రావణ్ కుమార్, పరిటాల సత్య, విజయ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కిషోర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ పాల్గొన్నారు.

### యాదాద్రి కళ్యాణానికి

# పోచంపల్లి పట్టు వస్త్రాలు సిద్ధం

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** యాదాద్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం లో భాగంగా సిరికి పుట్టింటివారైనా పద్మశాలీలు కళ్యాణంలో సమర్పించే పట్టు వస్త్రాలను పురపాలక కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నియమియమనిష్టలతో స్వామివారి పట్టుదోతి చెల్ల అమ్మవారికి పోచంపల్లి ఇక్కత్ లో ప్రత్యేకంగా రూపొందించిన శంకు చక్రాల చీరను సిద్ధం చేశారు శుక్రవారం ఈ వస్త్రాలను పరిశుశీలించడానికి యాదాద్రి ఆలయ డిఈఓ భాస్కర్ శర్మ సిబ్బందితో కలిసి పద్మశాలి మహాజన సంఘానికి చేరుకున్నారు సందర్భంగా రూపొందిస్తున్న వస్త్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాముల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ ఒకటి శనివారం యాదాద్రి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి యాదాద్రి ఆలయంలో సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ ఏఈఓ రమేష్ బాబు, కృష్ణ ,సూపర్డెంట్ నరేష్ ఉండగా పద్మశాలి మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, సహాయ కార్యదర్శి కడవేరు చంద్రమౌళి, కోశాధికారి సంఘం చంద్రయ్య, సభ్యులు కర్నాటి అంజమ్మ, గుండు పాండు, చేనేత కళాకారుడ మేకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

